నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 23 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 23, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES

## రైతులు దివాళా తీయాలని సుత్తాండ్రు..



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 22 : ఎనుకటి నుంచే రైతులంటే కాంగ్రెసోళ్లకు నచ్చదు. అందుకే గిన్నేండ్ల నుంచి రైతుల కోసం ఏం చేయలే.. కరెంటు లేక, ఎవుసానికి నీళ్ల లేక అరిగోస పడ్డం. పసిపిల్లలను చూసుకున్నట్లు పంటలను చూసుకున్నా.. అయినా పంటలు ఎండిపోయి పెట్టుబడి రాకపోయేది. రాత్రి పూట పొలానికి నీళ్ల పెట్టేందుకు బాయికాడ పడుకున్నం. గీ తెలంగాణ వచ్చినాక ఏ బాధలు లేకుండా సమయానికి పంటలకు నీళ్ల పెట్టుకుని ఎవుసం చేసుకుంటూ తృప్తిగా నాలుగు మెతుకులు తింటున్నం. రైతులు సల్లంగా ఉండుడు చేయి గుర్తోళ్లకు మింగుడు పడుతలేనట్లున్నది. అందుకే మూడు గంటల కరెంటు ఇచ్చి రైతులు పంటలు పండక అప్పుల పాలై దివాళా తీయాలని చూస్తున్నరు. గిట్లాంటి పార్టీకి ఎవరు ఓట్లు ఏత్తరు.. ఎవరు గెలిపిత్తరు.. మా మంచి చెడ్డలపై ఆలోచించే బీఆర్ఎస్‌కే ఓటేత్తం.

–గుంటి లింగయ్య, రైతు, స్టేషన్ ఘన్‌పూర్



# పాత రోజులు వద్దేవద్దు

మూడు గంటల కరెంటుతో మూడు మడులు కూడా పారవు

ఇప్పుడే మంచిగ నడుస్తాంది

### 10 హెచ్‌పీ మోటర్లు పెడితే నీళ్లు ఆగుతయా?

- అంత ధరపెట్టి ఎవరు కొనాలె?
- కాంగ్రెసోళ్లు సోయుండే మాట్లాడుతున్నరా?
- ధరణి తీసేస్తే మళ్ల గోసనే.. దళారుల వ్యవస్థ వస్తే ఆగమైతం
- తెగేసి చెబుతున్న కర్షకలోకం

- మధ్య పేజీలో

*'నాడు వచ్చీరాని కరెంటుతోని అరిగోస పడ్డం.. ఇప్పుడు 24 గంటల కరెంటు తోటి రంది లేకుంట ఎవుసం చేస్తున్నం.. రాత్రి పూట పొలాలకాడికి పోయే బాధ తప్పింది. కాంగ్రెసోళ్లకు ఎవుసం తెలిసి మాట్లాడుతున్నరో.. తెల్వక మాట్లాడుతున్నరో.. మూడు గంటల కరెంటు తోని పొలాలకు నీళ్లెట్ల పారిస్తరో వాళ్లకే తెల్వాలె.. ఇప్పుడు వేలు, లక్షలలున్న మోటర్లను తీసేసి వేలకు వేలు పెట్టి 10 హెచ్‌పీ మోటర్లు కొనాల్నా? ఏన్నుంచి తేవాలె పైసలు? అంత పెద్ద మోటరు పెట్టి నీళ్లు గుంజుతె భూమిల ఊట ఉంటదా? సోయుండే మాట్లాడుతున్నరా వాళ్లు.. ధరణి తీసేస్తరట. ఎందుకు మళ్ల పాత దళారుల వ్యవస్థ తెచ్చి లొల్లులు కొట్లాటలకా?' అంటూ కర్షక లోకం మండిపడుతున్నది. పాత రోజులను మళ్లీ తాము కోరుకోవడం లేదని, ఇప్పుడు ప్రశాంతంగ బతుకుతున్న తమ జీవితాల్లో నిప్పులు పోయొద్దని తెగేసి చెబుతున్నది.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 22



తొర్రూరులో జరిగిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## గిరిజనుల సంక్షేమమే ధ్యేయం

- తండాలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కాంగ్రెస్ నేతల మాయమాటలను నమ్మొద్దు
- నా గెలుపులో మీదే కీలక పాత్ర
- గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంత్రి సత్యవతిరాథోడ్

8

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- సీఎం కేసీఆర్ పాలనలోనే సంక్షేమ పథకాలు
- పండుగలా మారిన వ్యవసాయం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- నర్మెట, గుంటూరుపల్లిలో ఎన్నికల ప్రచారం



8 గుంటూరుపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## వాన నీటిని ఒడిసిపట్టి..

*సీఎం కేసీఆర్ సహకారంతో వాగులపై 28 చెక్‌డ్యాముల నిర్మాణం*



అలుగు పోస్తున్న దేవరుప్పుల మండలం కడవెండిలోని చెక్‌డ్యామ్ (ఫైల్)

- పాలకుర్తి నియోజకవర్గంలో 35 వేల ఎకరాలకు సాగునీరు
- పరిసర ప్రాంతాల్లో పెరిగిన భూగర్భ జలాలు
- మంత్రి ఎర్రబెల్లి కృషితో ఏటా రెండు పంటలు
- 'చెక్‌డ్యాముల రావు'గా దయాకర్‌రావుకు సీఎం కేసీఆర్ గుర్తింపు

2

వర్షపు నీటిని ఒడిసిపట్టి వాగులపై అడ్డుకట్టలు వేశారు.. దశాబ్దాలుగా బీడుపడిన భూములకు చెక్‌డ్యాముల ద్వారా సాగునీరందించారు.. ఫలితంగా ఏటా రెండు పంటలకు నీరందుతూ పచ్చని పొలాలయ్యాయి. పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వాగులపై 28 చెక్‌డ్యాములు నిర్మించిన ఫలితంగా సుమారు 35 వేల ఎకరాలకు నీరందుతున్నది. ఇదంతా స్వరాష్ట్రంలోనే సాకారమైంది. సీఎం కేసీఆర్ సహకారంతో చెక్‌డ్యాముల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి పూర్తి చేయించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేడు 'చెక్‌డ్యాముల రావు'గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల తొర్రూరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ఈ విషయాన్ని ప్రస్తావించగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

-దేవరుప్పుల, నవంబర్ 22